## గవర్నర్ తమిళసై దంపతులకు దీపావళి శుభాకాంక్షలు

**షాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ తమిళ సై సౌందరాజన్ దంపతులకు రాజ్ భవన్‌లో సోమవారం టీఆర్ఎస్ రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు పీసరి సతీష్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.



గవర్నర్ తమిళసై దంపతులకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతున్న టీఆర్ఎస్ రాష్ట్ర లీగల్ సెల్ నాయకులు పీసరి సతీష్‌రెడ్డి

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## కెటిఆర్‌కు పండుగ శుభాకాంక్షలు తెలిపిన శంకర్‌పల్లి నాయకులు

**శంకర్‌పల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు రాష్ట్ర యువ నాయకుడు కేటీఆర్‌కు శంకర్‌పల్లి మండలం మీర్జగూడ సర్పంచ్, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు జి.రవీందర్ గౌడ్ కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



కేటీఆర్‌కు పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్న నాయకులు

# ఘనంగా సదర్ ఉత్సవాలు




పూడూర్‌లో దున్నపోతుల విన్యాసాలు

**మేడ్చల్, అక్టోబర్ 25. ప్రభాతవార్త ః** మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామంలో సదర్ ఉత్సవాల కార్యక్రమాన్ని యదవ్ సోదరులు, సర్పంచ్ బాబు యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వయించారు. ఈ సందర్భంగా పలువురు యాదవ సోదరులు దున్నపోతులతో చేయించినవిన్యాసాలు అబ్బురపరిచాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఆర్ఎస్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంచార్జ్ మర్రి రాజశేఖర్‌రెడ్డి విచ్చేసి నిర్వహకులను అభినందించారు. పురాతన కాలం నుంచి వస్తున్న ఈ వేడుకలు ఓ చరిత్ర కలిగి ఉన్నాయని అన్నారు. మన సాంప్రదాయాలను మరువకుండా ఈ సదర్ ఉత్సవాలను చేయడం సంతోషదాయకమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ మాజి చైర్మన్ భాస్కర్‌యాదవ్, మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు దయానంద్ యాదవ్, గ్రామ ఉప సర్పంచ్ వెంకటేష్, గౌడవెల్లి మాజి సర్పంచ్ జగన్‌రెడ్డి, గ్రామ వార్డు సభ్యులు, మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్లు, యాదవ సోదరులు గొల్ల పెద్ద బాలయ్య, మధూకర్ యాదవ్, శంకర్ యాదవ్, లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, మల్లేష్ యాదవ్, మేడ్చల్ మున్సిపల్ కౌన్సిలర్లు కౌడె మహేష్, స్వామి యాదవ్, దేవ, గ్రామ వార్డు సభ్యులు శశికుమార్ యాదవ్, శ్రీకాం త్, మాణిక్యం, నాయకులు పోచయ్య, సత్తిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, దేవేందర్, రాములు యాదవ్ పాల్గొన్నారు.

## సాయంత్రం వేళల్లో కనిపించిన సూర్యగ్రహణం

**కొడంగల్, అక్టోబర్ 25ప్రభాతవార్త**

ఈ క్రింద చిత్రంలో కన్నిస్తున్నది సూర్యగ్రహణం దృశ్యం. మంగళవారం సాయంత్రం వేళల్లో కొడంగల్ శివారులో సూర్యగ్రహణం దృశ్యాన్ని వార్త తన కెమోరాలో బంధించింది.



కొడంగల్ శివారులో సాయంత్రం వేళల్లో కన్పించిన సూర్య గ్రహణం

# ఘనంగా దీపావళి పండుగ



దీపావళి వేడుకలు జరుపుకుంటున్న ప్రజలు



మంబాపూర్‌లో దీపావళి వేడుకలను జరుపుకుంటున్న దృశ్యం



ఘట్‌కేసర్‌లో బొమ్మల కొలువులో పూజ నిర్వహిస్తున్న దృశ్యం చిన్నారులు

### కొత్తూరు మండలంలో

**కొత్తూర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** భారతీయులు అత్యంత వైభవంగా జరుపుకునే ముఖ్యమైన పండుగ దీపావళి. అందులో భాగంగా సోమవారం కొత్తూర్ పురపాలకతో పాటు మండలంలోని అన్ని గ్రామాల వారు దీపావళి పండుగను కుటుంబ సభ్యులతో కలిసి అత్యంత వైభవంగా జరుపుకున్నారు. భారతీయ సంస్కృతికి ప్రతిబింబంగా వెలుగొంచేవి భారతీయ పండుగలు. వాటిలో ఆనంద ఉత్సాహాలతో జాతి, కుల, మత, వర్గ విబేధాలను విస్మరించి సమైక్యంగా జరుపుకునే పండుగే దివ్యదీప్తులు దీపావళి పండుగ. నరకాసుడు అనే రాక్షసుడిని సంహరించిన మరుసటి రోజు అతడిపీడ వదిలిన ఆనందంలో ప్రజలు దీపావళి సంబురాలు చేసుకుంటారని పురాణాలు చెబుతున్నాయి. అలాగే లంకలోని రావణుడిని సంహరించి శ్రీరాముడు సతీసమేతంగా అయోధ్యకు తిరిగి వచ్చినప్పుడు కూడా ప్రజలు ఆనందోత్సవాల మధ్య దీపావళిని జరుపుకున్నారని రామయంలో చెప్పుతుంది. చీకటిని పారద్రోలుతూ వెలుగులు వచ్చే పండుగలు తెచ్చే పండుగగా విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటారు.

### పెద్దేముల్ మండలంలో

**పెద్దేముల్, అక్టోబరు 25, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని వివిధ గ్రామాలలో సోమవారం దీపావళి పండుగను ఘనంగా నిర్వహించారు. దీపావళి సందర్భంగా ఇంటి ముందు దీపాలను వెలిగించి లక్ష్మి పూజలు నిర్వహించారు. పిల్లలు, యువకులు, పెద్దలు, మహిళలు కొత్తబట్టలు ధరించి టపాసులు పేల్చారు. దీపావళి పండుగ శుభాకాంక్షలు ఒకరికొకరు తెలుపుకుంటు పిండి వంటలు ఆరగించారు. మండలంలోని కందనెల్లితాండాలో గిరిజనుల సంప్రదాయం ప్రకారం దీపావళి పండుగను మూడు రోజుల పాటు నిర్వహించారు. పెండ్లి కాని ఆడపడుచులు సాయంత్రం సమయంలో ఇంటింటికి తిరిగి దీపాలను వెలిగిస్తు, పాటలు పాడుతు పెద్దల ఆశీర్వాదాలు తీసుకున్నారు. చివరి రోజు అడవులకు, పొలాలకు వెళ్ళి గునుగు, తంగెడు పువ్వులతో పాటు రకరకాల పూలను తీసుకొచ్చి ఇంటింటికి తిరిగి ఆవుపేడలో పూవులను ఉంచుతారు. ప్రతి గిరిజన తాండాలో జాతి నాయకుల ఇంటిముందర పండుగను నిర్వహిస్తారు. రాథోడ్ ఆనంద్‌నాయక్, విజయ్ అధ్వర్యంలో పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాథోడ్ నితిష్‌నాయక్, రాథోడ్ దేవ్‌జీ నాయక్, భద్రు, అరుణ్, సంతోష్, జైసింగ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

### ఘట్‌కేసర్ మండలంలో

**ఘట్‌కేసర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలంలో దీపావళీ వేడుకలు ఘనంగా జరిగాయి. సూర్యగ్రహణం ప్రభావం పండుగపై ఉండటంతో కొందరు పూజలను వాయిదా వేసుకోగా గ్రామాల్లో ఇంటింటా పండుగ కళ సంతరించుకుంది. ఇళ్లను మామిడి తోరణాలు, బంతిపూలతో అలంకరించారు. ప్రజలు ఇళ్లలో శ్రీసత్యనారాయణస్వామి వ్రతాలు, కేదార గౌరీనోములు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. అమ్మాయిలు బొమ్మల కొలువులు ఏర్పాటు చేసి లక్ష్మీదేవి అమ్మవారిని పూజించారు. దుకాణాలు, కార్యాలయాల్లో యాజమానులు లక్ష్మీపూజలు నిర్వహించారు. ఘట్‌కేసర్, కొండాపూర్, ఎన్ఎఫ్‌సినగర్, చౌదరిగూడ, వెంకటాద్రిటౌన్‌షిప్, మక్తా, ఘణాపూర్, వెంకటాపూర్, మర్రిపల్లిగూడ తదితర గ్రామాల్లో దీపావళీ పర్వదినాన్ని ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఆకాశంలో బాణాసంచా మెరుపులు సందడిచేశాయి. భారీశబ్దాలు, తారాజువ్వల కాంతులతో నింగంతా తళతళలాడింది. చిన్నా పెద్దా టపాసులు కాల్చుతూ ఆనందాన్ని పంచుకున్నారు. దీపావళీ సందర్భంగా ఘట్‌కేసర్ పట్టణంలో ప్రమిదలు, పూలు, పళ్లు, గుమ్మడికాయలు, అరటికొమ్మలు, టపాకాయలు, మిఠాయిల విక్రయాలు జోరుగా జరిగాయి. పండగ సందర్భంగా పలువురు ఇళ్లు, దుకాణాలు, సంస్థలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, రైతుబంధుసమితి సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డిలతో పాటు సర్పంచులు, ఎంపిటిసి సభ్యులు, సొసైటీ డైరక్టర్లు, వార్డుసభ్యులు, కౌన్సిలర్లు ప్రజలకు దీపావళీ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కోసమే రాహుల్ గాంధీ పాదయాత్ర

**- జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి**
**- వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో వైజంక్షన్ వద్ద మీడియా సమావేశం**

**షాద్‌నగర్, అక్టోబర్ 25, (ప్రభాతవార్త) :** భారత దేశంలో ప్రస్తుతం నెలకొన్న సమస్యలను నుంచి దేశ ప్రజలను కాపాడటం కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేపట్టారని రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో పట్టణ శివారులోని బైపాస్ వై జంక్షన వద్ద రాహుల్ గాంధీ పాదయాత్రకు సంబంధించిన పనులను చల్లా నర్సింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రతో దేశంలో, రాష్ట్రంలో ఎన్నో మార్పులు రాబోతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈనెల 30, 31న షాద్‌నగర్ నియోజకవర్గంలోకి రాహుల్ గాంధీ పాదయాత్ర ప్రవేశించనుండటంతో ఆయనకు ఘన స్వాగతం పలికేందుకు షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఘన స్వాగత సత్కార ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆయన వివరించారు. ఈ పాదయాత్రను విజయవంతం చేయడానికి కాంగ్రెస్ పార్టీ మండలల అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎన్ఎస్‌యూఐ, అనుబంధ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో నియోజకవర్గంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారని అన్నారు. గత 8 సంవత్సరాలుగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం, రాష్ట్రంలోని టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను అన్ని రకాలుగా మోసం చేస్తున్నాయని ఆయన అన్నారు. ముఖ్యంగ్రా కేంద్రంలో ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని, దేశాన్ని ముక్కలు చేసేందుకు ప్రయత్నిస్తుందని, ఆ కుట్రను ఆపేందుకే రాహుల్ గాంధీ ఈ పాదయాత్ర చేపట్టారని ఆయన తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కుటుంబ పాలనలో రాష్ట్రం అంధకారమైపోయిందని, ముఖ్యమంత్రి ప్రకటించిన మూడు ఎకరాల పొలం లేదు, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవు, బీద ప్రజలకు డబుల్ ఇండ్లు లేవు ఇలా అన్ని వర్గాల వారిని మభ్యపెట్టి ప్రజలను మోసం చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ హయంలో అన్ని వర్గాలకు సమానమైన న్యాయం జరిగిందని, మళ్లీ రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యాన్ని రక్షించే బాధ్యత మీడియాపై కూడా ఉందని నేడు దేశంలో, రాష్ట్రంలో మీడియాకు స్వేచ్ఛ లేకుండాపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మీడియాకు పూర్తి స్వేచ్ఛ లభిస్తుందని అన్నారు. మీడియాలో బీజేపీ, టీఆర్ఎస్ గుత్తాధిపత్యాలు నడుస్తున్నాయని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో లిక్కర్ స్కాంకు సంబంధం ఉన్న కేసీఆర్ కూతురు ఎమ్మెల్సీ కవితను ఈడీ ఎందుకు ఆదుపులోకి తీసుకొని ప్రశ్నించడం లేదని ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ అంతటి వారిని ఈడీ ప్రశ్నిస్తుందని మరి కవితను ఎందుకు ప్రశ్నించడం లేదని ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు. టీఆర్ఎస్, బీజేపీ రెండు ఒక్కటేనని మునుగోడులో కూడా ఇద్దరు కలిసి కాంగ్రెస్‌ను ఓడించడానికి కుట్రలు పన్నుతున్నారని విమర్శించారు. అంతిమ గెలుపు కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. ఈ మీడియా సమావేశంలో టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, కేశంపేట మండల పీసీసీ సభ్యుడు జగదీశప్ప, సీనియర్ నాయకుడు ఐఎన్టీయూ నేత రఘు, కేశంపేట మండల అధ్యక్షుడు వీరేశం, కొత్తూరు మండల అధ్యక్షుడు హరినాథ్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ జితేందర్‌రెడ్డి, బాదేపల్లి సిద్దార్థ, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందెమోహాన్, యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖదీర్, నల్లమోని శ్రీధర్, నెహ్రూ నాయక్, ఎల్లంపల్లి సర్పంచి కృష్ణయ్య, ఎంపీటీసీ అంజిరెడ్డి, ఫరూఖ్‌నగర్ మండల ఉపాధ్యక్షుడు సుదర్శన్, తుమ్మల గోపాల్, చించోడ్ బాబా, నవాజ్ గోరి, గంగమోని సత్తయ్య, అందె శ్రీకాంత్, అప్పారెడ్డిగూడ డీప్యూటీ సర్పంచి సీతారాం, లింగారెడ్డిగూడ ఆశోక్, సోలీపూర్ అనీల్, ప్రదీప్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న చల్లా నర్సింహారెడ్డి, తదితరులు

## సూర్య గ్రహణంతో మూతపడిన శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయ



సూర్యగ్రహణం కారణంగా మూతపడిన శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ తలుపులు

**కొడంగల్, అక్టోబర్ 25ప్రభాతవార్త**

కొడంగల్ పట్టణంలో వెలసిన శ్రీవేంకటేశ్వర స్వామి దేవాలయం సూర్య గ్రహణం కారణంగా తలుపులను మూసి ఉంచారు. మంగళారం సూర్యగ్రహణం కారణంగా ఉదయం 8 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు స్వామివారి ఆలయ తలుపులు మూసి ఉంచారు. సాయంత్రం 5ః11 గంటల నుంచి 6ః27 గంటల వరకు సూర్య గ్రహణం ఉంటుందని ఆలయ అర్చకులు తెలిపారు. అనంతరం ఆలయ తలుపులు తెరిచి శుద్ధి, పుణ్యాహవచనం, కైంకర్యాలు చేపట్టినట్లు ఆలయ అర్చకులు పేర్కొన్నారు.

## గులాబీ నేతల చూపు...సైకిల్ వైపు

**-స్వంతగూడికి చెరేందుకు దేశం తమ్ముళ్లు**

**నందిగామ అక్టోబర్25, ప్రభాతవార్త :** నందిగామ మండలంలోని ఆయా గ్రామాలల్లో అధికార పార్టీ నేతల వ్యవహారాల పట్ల విసిగి, వేజారీ అసంతృప్తిగా ఉన్న నాయకులు త్వరలోనే పార్టీ, అగ్రనేత చంద్రబాబు నాయుని సమక్షంలో చేరేందుకు సన్నాహలు ప్రారంభించినట్లు విశ్వసనీయ సమాచారం ద్వారా తెలిసింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించామని, రాష్ట్ర వస్తే బతుకులు మారుతాయని తెలుగుదేశం పార్టీ వీడి టిఆర్ఎస్ పార్టీలో చేరిన తమకు అవమానాలు తప్పా ఒరిగిందేమి లేదని బాహుటంగా చెబుతున్నట్లు వినికిడి. ప్రజలే దేవుళ్లు..పార్టే దేవాలయంగా భావించిన తెలుగుదేశం వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్‌టిఆర్ ఆశయ సాధన కోసం పార్టీ అగ్రనేత చంద్రబాబు సమక్షంలో వచ్చే నేల 10వ తేదిన ఎన్‌టిఆర్ ట్రస్ట్ భవన్‌లో కలిసేందుకు వ్యూహ ప్రతి వ్యూహలను సిద్ధం చేసుకుంటున్నట్లు మండలంలో చర్చనీయాంశమైంది. అసంతృప్తి నేతలందరు ఉమ్మడి మండలాల నుండి టిడిపిలో చంద్రబాబు నాయుడి సమక్షంలో స్వంతగూడిలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నట్లు ఆ పార్టీ నేతల ద్వారా తెలిసింది.

## నారపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీ చేసిన డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్

**-పిహెచ్‌సిలో లోటుపాట్లపై ఆగ్రహం**



నారపల్లి ప్రాధమిక ఆరోగ్యకేంద్రాన్ని తనిఖీ చేసిన మేడ్చల్ జిల్లా డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ పుట్ల శ్రీనివాస్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి అక్టోబరు 25, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లా పరిధిలోని నారపల్లి ప్రాధమిక ఆరోగ్యకేంద్రాన్ని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆకస్మికంగ సందర్శించి తనిఖీ చేశారు. మంగళవారం మేడ్చల్ జిల్లా నారపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రంను ప్రీ-ఎన్‌క్యూఎఎస్ అసెస్‌మెంట్‌లో భాగంగ ఆయన సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. వైద్యుల, సిబ్బంది హాజరు రిజిష్టర్, ఓపి, ఐపి, స్టాక్, ఇమ్యునైజేషన్ పలు రిజిష్టర్స్‌ను ఆయన పరిశీలించి తనిఖీ చేశారు. పిహెచ్‌సిలో పారిశుద్ద్యం అమలు, ఫార్మసీ స్టోర్ రూమ్, ల్యాబ్, డెలివరీ రూమ్, ఇన్‌పేషంట్ వార్డులను పర్యటించి పరిస్థితిని, సౌకర్యాలు అడిగి తెలుసుకున్నారు. పిహెచ్‌సిలో చాలా వరకు లోటుపాట్లు ఉన్నట్లు వైద్యులపై, సిబ్బందిపై డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వీలైనంత త్వరగా ఎలాంటి లోటుపాట్లు లేకుండ పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. 24గంటలు గర్భిణీ స్త్రీలకు, రోగులకు అన్ని ఆరోగ్య సేవలు అందించటానికి అందుబాటులో ఉండాలని పిహెచ్‌సి సిబ్బందిని ఆయన ఆదేశించారు. గతంలో ఎన్నడు లేని విధంగ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ హాస్పిటల్స్‌ను తరచు వరుస క్రమంలో డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ శ్రీనివాస్ ప్రత్యేకంగ క్షేత్రస్థాయిలో పర్యటించి నిత్యం జిల్లాలోని ఏదో ఒక హాస్పిటల్‌ను తనిఖీలు చేస్తుండటం అందరిలోనూ చర్చనీయాంశంగ మారింది.

## అమ్మవారి విగ్రహ చోరీకి అటవీశాఖ అధికారులే బాధ్యత వహించాలి

**యాచారం, అక్టోబర్ 25 ప్రభాతవార్త**

మండలంలోని తాటిపర్తి గ్రామంలోని తాటికుంట మైసమ్మ విగ్రహ చోరీ ఘటనలో సంబంధిత అటవీ, దేవాదాయ శాఖ అధికారులే భాధ్యత వహించాలని డిమాండ్ చేస్తూ గ్రామ సర్పంచ్ దూస రమేష్ డిమాండ్ చేశారు. ఈ విషయమై మంగళవారం ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి ఆయన గ్రామస్తులతో కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్బంగా పలువురు మాట్లాడుతూ తరతరాలుగా జరుపుకుంటున్న అమ్మవారి జాతరను అటవీశాఖ అధికారులు కఠినతరం చేయడంతో భక్తులు అమ్మవారి ఆలయానికి రావడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఆలయ ఆవరణలో ఉన్న దుకాణాన్ని, కుల వృత్తులను బయటకు పంపించారని, గత మూడు నెలల క్రితం చిరుత సంచారం ఉందని అడవిలోకి రానివ్వకుండా కందకం తీశారని, దీంతో భక్తులు తీవ్రంగా ఇబ్బంది పడ్డారని అదే సమయంలో విగ్రహాన్ని అపహరించారన్నారు. ఫారెస్టు లోపల జరిగే అమ్మవారి ఉత్సవాలకు ఎలాంటి ఆటంకం లేకుండా అక్కడ స్థలాన్ని కేటాయించిన స్థలంలోనే భక్తులు చేసుకునే కార్యకలాపాలన్నిటిని అమ్మవారికి జరిగే నిత్య నూతన విషయాలన్నింటిని అందులోనే జరగాలని అందుకు కావాల్సిన ఐదెకరాల స్థలాన్ని కేటాయిస్తూ తమరు ప్రత్యేక చొరవ తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ విషయమై ఎమ్మెల్యే స్పందిస్తూ సంబంధిత సిఐతో మాట్లాడి నిందితులను తక్షణమే పట్టుకోవాలని సూచిస్తూ అక్కడ జరిగే కార్యకలాపాలపై దేవదాయ, అటవీశాఖ అధికారులను పిలిపించి సమస్యరకు పరిష్కారం ఆలోచిద్దామని హామీ ఇచ్చారు. అదే విధంగా ఎమ్మెల్యే ప్రత్యేక నిధులతో విగ్రహాన్ని పున:ప్రతిష్ట చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు బైక్ని మల్లేష్, కార్యదర్శి పాండు, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**దౌల్తాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండలంలోని పోలీస్‌స్టేషన్ పరిధిలో రెండు ఆటోలలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకుని సివిల్ సప్లై అధికారులకు అప్పగించారు. దౌల్తాబాద్ ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం...దామరిగిద్ద మండలం మొగుల్‌మడ్క గ్రామానికి చెందిన హనుమంతు అనే వ్యక్తి సోమవారం ఉదయం 5 గంటలకు రేషన్ బియ్యాన్ని అక్రమంగా తన సొంత ఆటోలో కోస్గికి తరలిస్తుండగా ఎస్ఐ రమేష్‌కుమార్ ఆధ్వర్యంలో అట్టి ఆటోను పట్టుకొని కేసు నమోదుచేసి సివిల్ సప్లై అధికారులకు అప్పగించామన్నారు. అదేరోజు రాత్రి 9గంటల సమయంలో దౌల్తాబాద్ మండలంలోని చంద్రకల్ గ్రామానికి చెందిన కోమటిరాజు అనే వ్యక్తి తన సొంత ఆటోలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారన్న సమాచారంతో పోలీసులు ఆటోను పట్టుకొని కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. అక్రమాలకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించేదిలేదని కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ఈ సంధర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై ఎస్ఐ పరంజ్యోతి, సివిల్ సప్లై డీటీ గణపతి, మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పోలీసుల స్వాధీనం చేసుకున్న అక్రమ రేషన్‌బియ్యం

## మంత్రి మల్లారెడ్డిని కలిసిన ముదిరాజ్ కుల పెద్దలు



మంత్రి మల్లారెడ్డిని కలిసిన మేడ్చల్ ముదిరాజ్ కులపెద్దలు, నాయకులు

**మేడ్చల్, అక్టోబర్ 25. ప్రభాతవార్త ః** మేడ్చల్ ముదిరాజ్‌లు మంగళవారం కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డిని కలిసి ముదిరాజ్ సంఘం భవణ నిర్మాణానికి రూ. 10 లక్షల సహాయం చేయాలని కోరారు. అందుకు మంత్రి స్పందించి రూ 10 లక్షలు ఇస్తానని ఒప్పుకుని మాట ఇచ్చారని ఈ సందర్భంగా మేడ్చల్ 16వ వార్డు కౌన్సిలర్ ఉమా నాగరాజు తెలిపారు. అందుకు మంత్రికి ముదిరాజ్ కుల పెద్దలుకృతజ్ఞతలు తెలియజేసినట్లు పేర్కొన్నారు. అదే విదంగా టీఆర్ఎస్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాజశేకర్‌రెడ్డిని కూడ సంఘ సభ్యులు కలిశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు జంగ హరికృష్ణ యాదవ్, దేవరాజ్, కో ఆప్షన్ సభయడు నవీన్‌రెడ్డి, నాయకులు నాగరాజు, సందీప్‌గౌడ్, మధూకర్ యాదవ్, నరేందర్, మాజి ఎంపిటిసి బాలమల్లేష్ ముదిరాజ్, నాయకులు శంకర్, వెంకటేష్, లింగం, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## పాషా, నరహరి వర్ధంతి సభను విజయవంతం చేయాలి : ఆలంపల్లి నర్సింహా



సమావేశంలో మాట్లాడుతున్న సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహా

**యాచారం, అక్టోబర్ 25 ప్రభాతవార్త :**
నేడు మండల కేంద్రంలో జరిగే కామ్రేడ్ పాషా, నరహరిల వర్ధంతి బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ కోరారు. మంగళవారం మండల పరిధిలోని చింతపట్లలో నిర్వహించిన పార్టీ శాఖ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కామ్రేడ్ పాషా, నరహరిల వర్ధంతి బహిరంగ సభలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని తెలిపారు. వారి ఉద్యమ స్పూర్తితో ముందుకెళ్తామన్నారు. ఈ వర్ధంతి సభకు ముఖ్య అతిథిగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ హాజరవుతున్నారని పేర్కొన్నారు. కళాకారులు, కార్మికులు, కర్షకులు, ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో శాఖ కార్యదర్శి ఎం. రమేష్, వార్డు సభ్యులు మస్కు సత్యం, కళాకారుడు ప్రభాకర్, పార్టీ సభ్యులు పాల్గొన్నారు.

## కార్యకర్త కుటుంబానికి టిఆర్ఎస్ ఆర్థిక సహాయం

**యాచారం, అక్టోబర్ 25 ప్రభాతవార్త**
మండలంలోని మేడిపల్లి నక్కర్తకు చెందిన టిఆర్ఎస్ కార్యకర్త సిందం కృష్ణ గత వారం రోజుల క్రితం ఆర్థిక ఇబ్బందులతో మృతి చెందడంతో మంగళవారం టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పాశ్చ భాష బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ తరపున భాదిత కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, రైతు భీమా, ఫింఛన్‌లు అందించి కుటుంబాన్ని ఆదుకు ఒంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి శివలీల రమేష్, ఉపసర్పంచ్ అలపల్లి సత్తమ్మ కృష్ణ, సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్, వార్డు సభ్యులు, గ్రామశాఖ టిఆర్ఎస్ అధ్యక్షుడు కిషన్ పాల్గొన్నారు.

## దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్‌ల పంపిణీ



**మొయినాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :**
మొయినాబాద్ మండలంలోని చిన్న మంగళారం గ్రామంలో దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు, టీఎస్ ఆర్టీసి హైద్రాబాద్ డిపో మ్యానేజర్ ఎల్, రవీంద్ర నాయక్ ఆదేశాల ప్రకారం వికలాంగుల బస్సు పాస్ ఇన్‌చార్జ్ జె.శ్రీరాములు, దివ్యాంగులకు బస్‌పాస్‌లు అందించడం జరిగింది. ఆదివారం చిన్నమంగళారం గ్రామంలో 50 మంది దివ్యాంగులకు ఉచిత బస్‌పాస్ చిన్న మంగళారం గ్రామ సర్పంచ్ గడ్డమీది సుకన్య హరీష్ శంకర్ గౌడ్ చేతుల మీదుగా, బస్‌పాస్‌లను పంపిణి చేయడం జరిగింది, ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వం నుండి రావాల్సిన అన్ని సంక్షేమ పథకాలను అందే విధంగా చూస్తానని అన్నారు, ప్రభుత్వ పథకాలు దివ్యాంగులకు చేర్చడానికి నా వంతుగా నా యొక్క శక్తికి మించి సహాయం చేస్తానని అన్నారు, దివ్యాంగులంటేనే దేవుని పుత్రులని అన్నారు, కార్యక్రమంలో ఎంపీటీసి బట్టు మల్లేష్, మాజి ఎంపీ టీసి కొంగల విజయలక్ష్మి యాదయ్య, ఉప్పసర్పంచ్ బ్యాగరి గోపాల్ మరియు గ్రామ కార్యాదర్శి మహేందర్, జిల్లా వికలాంగుల సమాఖ్య అధ్యక్షుడు వి. నరసింహాచారి, పెద్దలు రాములు, పి.మోహన్ రెడ్డి, యేసయ్య,జి. శంకరయ్య,ఎస్ డి గౌస్, వి.కృష్ణ,ఆలూరి రమేష్, పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి



షాబాద్ వాహనాలను తనిఖీ చేస్తున్న సీఐ

**షాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :**
వాహనదారులు రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, లేని యేడల చట్టరీత్యా చర్యలు తప్పవని షాబాద్ ఇన్స్పెక్టర్ గురువయ్య గౌడ్, తెలిపారు. సోమవారం షాబాద్‌లో వాహనాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వాహనదారులు రోడ్డుపైన వాహనాలు నడిపించేటప్పుడు రోడ్డు నిబంధనలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలన్నారు. కార్లు నడిపించే వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని నడపాలన్నారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడిపించడం వలన ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. నిబంధనలు అతిక్రమించిన ఎడల వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు.

## నేటి నుంచి శంకర్‌పల్లి అయ్యప్ప దేవాలయంలో అన్నదానం

**శంకర్‌పల్లి, అక్టోబర్ 25, ప్రభాతవార్త :**
శంకర్‌పల్లిలోని అయ్యప్పస్వామి ఆలయంలో ఈనెల 26 బుధవారం నుండి నవంబర్ 16వరకు స్థానిక 14వ వార్డు కౌన్సిలర్ జూలకంటి శ్వేతపాండురంగారెడ్డి, జూలకంటి గోవర్ధన్‌రెడ్డి, జూలకంటి వేణురెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మధ్యాహ్నం 12:30 నుండి 2:30 వరకు కార్యక్రమానికి పెద్ద ఎత్తున్న అయ్యప్ప స్వాములు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

**తలకొండపల్లి అక్టోబర్25,ప్రభాతవార్త :**
తలకొండపల్లి మండల పరిధిలోని తుమ్మల కుంట తండా గ్రామపంచాయతీకి చెందిన మూడవత్ గోప్య నాయక్ ఇటివల మరణించడంతో సర్పంచ్ ,ఐక్యత ఫౌండేషన్ వాలంటీర్స్ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకి రెడ్డి ,రాఘవేందర్ రెడ్డి తెలియజేయడంతో 5వేల రూపాయలను ఆర్థిక సాయంగా భార్య భీమ్నికి అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మూడవ లక్ష్మణ్ నాయక్,ఐక్యత ఫౌండేషన్ సభ్యులు నూనె రాఘవేందర్,ఆర్.లక్ష్మణ్,మేక భరత్ రెడ్డి,వార్డు మెంబర్ పిరియా సేవ్ రాయుడు,భరత్ కుమార్,వాసు వంశీ,సూర్య,తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం చేస్తున్న ఫౌండేషన్ సభ్యులు,తదితరులు

# భక్తిశ్రద్ధలతో దీపావళి



దీపావళి సంబరాల్లో శ్రీనివాస్ యాదవ్ దంపతులు



టపాకులు కాలుస్తున్న చిన్నారి

దీపావళి వేడుకల్లో శ్రీనివాస్ యాదవ్

**తలకొండపల్లి అక్టోబర్25,ప్రభాతవార్త :** ఈ దీపావళి పండుగ ప్రజలందరూ సరికొత్త కాంతులతో ప్రతి ఒక్కరి జీవితాలు సుఖ సంతోషాలతో దేదిప్యమానంగా వెలిగిపోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు శ్రీనివాస్ యాదవ్ దంపతులు హైదరాబాద్‌లోని వారి నివాసంలో దీపావళి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

### జిల్లెడు చౌదరిగూడ మండలంలో

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 25,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం దీపావళి పండగను ఘనంగ జరుపుకున్నారు. గ్రామాల్లో సాయంత్రం వేలలో యువకులు, చిన్నారు, మహిళలు టపాకులు ఖాల్చి సందడి చేశారు. ఉదయం నుంచి స్వీట్లు, పండ్లు, పూలు కొనుగోలు చేసి పండగను సంతోషం జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, ప్రజలుపాల్గొన్నారు.

### షాబాద్ మండలంలో

**షాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** దీపావళి పండుగను పురస్కరించుకుని సోమవారం షాబాద్ మండలంలో అన్ని గ్రామాల ప్రజలు ఆనందోత్సాహాలతో ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. టపాకాయాలు, దీపాలు, బొమ్మల కొలువులతో ఘనంగా జరుపుకున్నారు. మామిడి తోరణాలు, బంతి పూలు, విద్యుత్ దీపాలతో దుకాణ సముదాయాలను అలకరించారు. వ్యాపారులు లక్ష్మి పూజలు చేశారు. ఇళ్లను దీపాలతో అలంకరించి లక్ష్మిదేవికి స్వాగతం పలికారు. చిన్నా, పెద్ద తేడా లేకుండా బాణ సంచి కాల్చి అంగరంగ వైభవంగా సంబురాలు చేసుకున్నారు.



షాబాద్‌లో దీపావళి సంబురాలు చేసుకుంటున్న దృశ్యం



చిచ్చిబుడ్డి వెలుతురులో మహిళలు,చిన్నారులు



కాకరపుల్లలు కాల్చుతున్న చిన్నారి



కాకరపుల్లలు కాల్చుతున్న మహిళలు

## సమాజ హితం....స్నేహహస్తం

- -నాటి బాల్యమిత్రులే..నేటి సమాజ సేవకులు
- -ఆదర్శంగా మారిన స్నేహహస్తం సేవలు
- -నిరుద్యోగులకు ఉద్యోగ సాధనలో మెలకువలు
- -సమాజ అవగాహన కార్యక్రమాలు



పోలీస్ ఉద్యోగార్థులకు ఫిజికల్ టెస్టుపై మెలకువలు ఇస్తున్న సిఐ గజ్జె చరమందరాజు

**ఆమనగల్లు, అక్టోబర్25, ప్రభాతవార్త:**
విద్యార్థి దశలోని స్నేహాన్ని నేడు సమాజ హితం కోసం వినియోగిస్తున్నారు. చేయి చేయి కలిపి స్నేహ హస్తం నిర్మించి పేదలకు అభయ హస్తం అందిస్తున్నారు. సమాజ శ్రేయస్సు కోసం సేవలతో ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇది స్నేహ హస్తం ఫౌండేషన్ కథనం...ఆమనగల్లు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల 1994-95 పదవతరగతి బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు 7ఏళ్ళ క్రితం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసుకున్నారు. పాఠశాల నుండి విడిపోయిన తరువాత వివిధ ప్రాంతాలలో స్థిరపడిపోయిన అనేక మంది దాదాపు 17ఏళ్ళకు ఒకే వేదికపై తిరిగి కలుసుకున్నారు. నాటి జ్ఞాపకాలతోపాటు నేటి ప్రస్తుత పరిస్థితులు పంచుకుని రోజంతా ఉల్లాసంగా గడిపారు. బ్యాచ్‌లోని అనేకమంది జీవితాలలో స్థిరపడిపోయామని ఆనందం పంచుకున్నారు. మనం బాగుపడడమే కాకుండా పదిమందికి సేవ చేద్దామని ఆలోచించారు. ప్రత్యక్షంగా పరోక్షంగా సమాజానికి సేవలు అందించాలని ఏకగ్రీవ తీర్మానంతో ఫౌండేషన్ అంకురానికి శ్రీకారం చుట్టారు. బ్యాచ్‌లోని గజ్జె చరమందరాజు (నల్లగొండ జిల్లాకు విజిలెన్సు సిఐ) నేతృత్వంలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ అధ్యక్షతన స్నేహహస్తం ఫౌండేషన్‌ను రూపకల్పన జరిగింది. నాటి నుండి నేటివరకు తమకు తోచిన విధంగా అనేక సేవా కార్యక్రమాలను చేపడుతున్నారు. నాడు ప్రారంభించిన సేవలను నేటి వరకు కొనసాగిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని అదే పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు ఎందరో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. నిస్వార్థంగా చేపడుతున్న సేవలపై అన్ని వర్గాల ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.

**స్నేహహస్తం చేపట్టిన పలు సేవా కార్యక్రమాల వివరాలు...**



నిరుద్యోగులకు జనరల్ నాలెడ్జ పుస్తకాలను అందజేస్తున్న స్నేహహస్తం సభ్యులు

-అనారోగ్య బారినపడి ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పలువురు బాల్య మిత్రులకు ఆర్థిక సహాయం చేశారు.
-బాల్యమిత్ర బృందంలో ఇద్దరు వ్యక్తులు అకాల మరణం చెందారు. పెద్ద దిక్కు కోల్పోయి ధీన స్థితిని ఎదుర్కుంటున్న మిత్రుల కుటుంబాలకు స్నేహహస్తంతో అభయహస్తం అందించారు.
- ప్రభుత్వ పాఠశాలలో పదవతరగతి వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన పేద విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించి ఇతర విద్యార్థులలో స్ఫూర్తినింపారు.
-కరోన సమయంలో అనేక కుటుంబాలకు నిత్యవసర సరుకులు అందజేశారు.
-పోలీస్‌ఉద్యోగాలకు సన్నదం అవుతున్న నిరుద్యోగులకు ఉచితంగా శిక్షణ తరగతులు నిర్వహించారు.
- ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నెలల తరబడి ఫిజికల్ శిక్షణ ఇచ్చి మెలుకువలు నేర్పించారు. జనరల్ నాలెడ్జ పట్టు సాధించేలా తరగతులు నిర్వహించారు. ఉచితంగా పుస్తకాలను అందజేశారు.
-ఫౌండేషన్ అందించిన చేయూతతో అనేక మంది పోలీసు ఉద్యోగార్థులు విజయబాటలో ఉన్నారు.
-పేదరికాన్ని జయించి ఉన్నత ఉద్యోగాలు సాధించిన వారికి సన్మాన సత్కారాలు చేశారు.
- హరితహారం కార్యక్రమం చేపట్టి వేల సంఖ్యలో మొక్కలు నాటారు. ప్లాస్టిక్ వాడకంతో కలిగే అనార్థాలను వివరించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఇలా అనేక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలిచారు.

## అంత్యక్రియలకు మనోహర్‌రెడ్డి ఆర్థిక సహాయం



సహాయం అందిస్తున్న మనోహర్‌రెడ్డి అభిమానులు

**దోమ.అక్టోబర్ 25 ప్రభాతవార్త :**
అనారోగ్యంతో మృతి చెందిన వ్యక్తికి ఆర్థిక సహాయం అందించారు.పర్గి నియోజకవర్గంలోని అన్ని మండలాలు,గ్రామాల్లో ఎలాంటి కార్యక్రమాలు జరుపుతున్న ఆర్థిక సహాయం అందించేందుకుముందుకు వస్తున్నారు.వీరు ఎవరో కాదు కుల్కచర్ల మండలము తిర్మలాపూర్ గ్రామానికి చెందిన బుయ్యని మనోహర్‌రెడ్డిఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి జిల్లా చైర్మెన్ గా పదవిలో ఉన్నారు.మంగళవారంనాడు దోమ మండల పరిధిలోని ఉట్‌పల్లి గ్రామానికి చెందిన బండి రవి అనారోగ్యంతో మృతి చెందాడు.విషయం తెలుసుకున్న మనోహర్‌రెడ్డి కుటుంబ సభ్యులకు సానుబూతి తెలుపుతూ తాను అందుబాటులో లేనందున తన అబిమానులు అయిన హర్షవర్ధన్‌రెడ్డి ద్వారా అంత్యక్రియల కోసం 5000 వేలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాహుల్‌గాంధీ జోడో పాదయాత్రను విజయవంతం చేద్దాం

**కొడంగల్,అక్టోబర్ 25ప్రభాతవార్త**
ఏఐసీసీ మాజీ అధ్యక్షులు కాంగ్రేస్ అధినేత ఎంపీ.రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో పాదయాత్రను విజయవంతం చేయాలని కాంగ్రేస్ మండల పార్టీ అధ్యక్షులు నందారం ప్రశాంత్,పీసీసీ రాష్ట్ర ప్రతినిధి ఎండీ.యుసుఫ్,సోమశేఖర్‌లు పిలుపునిచ్చారు.మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతు రాహుల్‌గాంధీ చేపట్టిన జూడో పాదయాత్ర తెలంగాణా రాష్ట్రంలో ప్రవేశించడంతో పాటు ఈనెల 27న ఉమ్మడి మహబుబ్‌నగర్ జిల్లా మక్తల్ నియోజకవర్గంలోని జక్లేర్ నుంచి ప్రారంభించనున్న పాదయాత్రలో నియోజకవర్గ ఇంచార్జ్ ఎనుముల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కొడంగల్ నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన కాంగ్రేస్ పార్టీ ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.జక్లేర్ నుంచి పస్పుల వరకు కొనసాగనున్న పాదయాత్రకు నియోజకవర్గ పరిధిలోని కొడంగల్,బొంరాస్‌పేట్,దౌల్తాబాద్,మద్దూర్,కోస్గీ మండలాల నుంచి నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాదయాత్రను విజయవంతం చేయాలన్నారు.సమావేశంలో యువజన కాంగ్రేస్ రాష్ట్ర కార్యదర్శి కృష్ణంరాజు,పట్టణ కాంగ్రేస్ అధ్యక్షులు కొడంగల్ నయ్యూం నాయకులు ఆనంద్‌రెడ్డి, సంజీవ్‌రెడ్డి, బాల్‌రాజు,దాము,ఆసీఫ్‌ఖాన్,హమీద్ తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల మండలం పల్గుట్ట గ్రామానికి చేందిన మల్గారి మనోహర్‌రెడ్డి, మల్గారి మదుసూదన్‌రెడ్డి,సాలె మురళిలు సీనియర్ నాయకులు కేశపల్లి వెంకట్‌రాంరెడ్డి, పీసరి గోపాల్‌రెడ్డి, సామ రంగారెడ్డి, గుండన్నగారి వెంకట్‌రెడ్డి అద్వర్యంలో మునుగోడు ఉప ఎన్నిక బిజెపి అభ్యర్ధి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సమక్ష్యంలో మంగళవారం బారతీయ జనతా పార్టీలో చేశారు. (చేవెళ్ల - ప్రభాతవార్త)

## చేవెళ్ల నియోజకవర్గ మాదిగ జెఎసి ఇన్‌చార్జ్‌గా రాకేష్

-మాదిగల హక్కులకై కోన ఊపిరి వరకు పోరాడుతూ
-కట్టమీది రాకేష్

**మొయినాబాద్,అక్టోబర్ 25, ప్రభాతవార్త :**
మాదిగలకు సమన్యాయం జరిగేదాక కోన ఊపిరి వరకు పోరాడుతానని చేవెళ్ల నియోజకవర్గం మాదిగ జేఏసి ఇన్‌చార్జ్‌గా నియమితులైన కట్టమీది రాకేష్ అన్నారు. మంగళవారం తెలంగాణ మాదిగ జేఏసి వ్యవస్థాపకులు, తెలంగాణ రాష్ట్ర మాజి ఎస్సి కార్పోరేషన్ చైర్మెన్ డా.పిడమర్తి రవి హైద్రబాద్‌లో మాదిగ జేఏసి ముఖ్యనాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భవిష్యత్ కార్యచరణ కోసం మాట్లాడడం జరిగింది. అనంతరం మొయినాబాద్ మండలంలోని హిమాయత్‌నగర్ గ్రామానికి చెందిన కట్టమీది రాకేష్ మరియు నియోజకవర్గానికి చెందిన మాదిగలతో కలిసి పిడమర్తి రవి చేతుల మీదుగా చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా ఏకగ్రీవంగా నియమిస్తున్నట్లు నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రాకేష్ మాట్లాడుతూ దారులు వేరైనా, పోరాటాల తీరులు వేరైనా, గమ్యం మాత్రం మాదిగలకు సమన్యాయం, వర్గీకరణ ముఖ్య లక్ష్యంగా నా చివరి ఊపిరి వరకు పోరాడుతానని అన్నారు, డా. బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఎంతో గోప్పదని అన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం ప్రకారమే వర్గీకరణ జరిగిన్నప్పుడే అందరికి సమన్యాయం, సమాన రిజర్వేషన్‌లు దక్కుతాయని అన్నారు, ఏ.బి.సీ.డి కోసం మాదగలు, మేదావులు ఏకం కావాలని పిలుపునిచ్చారు, పోరాటాల దారులు ఏమైనప్పటికి మాదిగలందరు ఒక్కటే అని అన్నారు, నాకు ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు అప్పజెప్పిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసి గ్రెటర్ హైద్రాబాద్ అధ్యక్షులు జేరిపోతుల సాయన్న, యూత్ నాయకులు నక్క శరత్ కుమార్, రాష్ట్రస్థ నాయకులు బోరెల్లి సురేష్, దేవరకోండ నరేష్, కట్టమీది ప్రకాష్, పూడురు రాజు, పూడురు ప్రవీణ్, కుసంగళ్ల సునీల్, కామారెడ్డి గణేష్, ఎన్కేపల్లి రవిస్యామ్, కట్టమీది సురేష్, అనీల్, రవి, చందు, రింకు, టింకు, తదితరులు పాల్గోన్నారు,



## ట్రాక్టర్ కిస్తు కట్టలేక వ్యక్తి ఆత్మహత్య

-అమ్మినందుకు కుటుంబంలో గొడవ
-అప్పుల బాధతో వ్యక్తి బలన్మరణం

**మొయినాబాద్, అక్టోబర్ 25, ప్రభాతవార్త :**
ఆర్థిక ఇబ్బందులతో సతసమతమై అప్పులు పెరిగిపోవడంతో ఓ వ్యక్తి ఊరి వేసుకోని మరణించిన సంఘటన మొయినాబాద్ పోలీస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని అమ్డాపూర్ గ్రామానికి చెందిన మద్యపాగ అశోక్ (35) అప్పుల బాధతో మనస్థాపానికి గూరై నిన్న రాత్రి పదిగంటల సమయానికి తన ఇంట్లో ఏవరు లేని సమయంలో ఇనుప పైపుకు చీరతో ఉరివేసుకోని ఆత్మహత్య చేసుకున్నాడు. మంగళవారం పోస్టుమార్టం నిమిత్యం చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అశోక్ ఒక ట్రాక్టర్‌ను కోనుగోళు చేసి కిస్తు కట్టలేక ట్రాక్టర్ కోసం ఫైనాన్స్ ఇచ్చిన సంస్థలు రోజు వేధించడంతో ట్రాక్టర్‌ను ఆదే గ్రామంలో ఇతరులకు అమ్మేసాడు, ట్రక్టర్ అమ్మకంతో కుటుంబంలో గోడవలు, మనస్పార్థాలు రావడంతో భార్య వారి యొక్క అమ్మవారి ఇంటికి వెళ్లింది, దానితో మనస్థాపం చెందిన అశోక్ ఉరి వేసుకోని తనువు చాలించాడు, భార్య మమత, సంతానంగా ఇద్దరు పిల్లలు ఉన్నారని వారు గూడు చెదిరిన పక్షులవే అయ్యారు, చిన్న వయసులోనే భార్య పిల్లలను వదిలి వెల్లడం వారి కుటుంబాన్ని ఎంతో షోక సంద్రంలోకి నెట్టివేసింది, బంధువులు, గ్రామస్థులు మాట్లాడుతూ చిన్న వయుసులోనే ఇంత గోరం జరిగిందని, చనిపోయిన అశోక్‌కు చిన్న పిల్లలు ఉన్నారని, అశోక్ భార్య పిల్లలు, గూడు చెదిరిన పక్షులయ్యారని అన్నారు, అందరితో కలిసిమోలిసి ఉండే మంచి వ్యక్తిత్వం ఉన్న మనిషి అని, మంచి పని మంతుడిగా పేరు ఉందని, అప్పులు కావడంతో ఆర్ధిక పరిస్థితుల వల్ల ఇంత గోరం చేసుకుంటాడని ఏవరు హుహించలేమన్నారు, వయస్సు మళ్లిన తల్లి, తండ్రి ఉన్నారని, భార్య పిల్లలకు దిక్కేవరని కన్నీరు మున్నీరయ్యారు, మృతదేహం ముందు శవ యాత్రలో అతి చిన్న వయస్సులో 7 ఏండ్ల కోడుకును చూసి సమాధి కార్యాక్రమానిక వచ్చిన బంధువులు, గ్రామస్థుల కన్నీటినీ ఏవరు అదుపుచేయలేక పోయారు. ఈ గూడు చెదిరిన పక్షుల గోస ఎవరు తీరుస్తారని వాపోయారు, ప్రభుత్వం ఏదైనా ఆ కుటుంబానికి ఆర్ధిక సహయం చేయాలని కోరారు.

**PUBLIC NOTICE**

The General Public hereby informed that **MANDARAPU LAXMI NARAYANA S/o MANDARAPU RAJA GOPALA RAO,** aged about 42 years, Occ: Business, Resident of H.No.1-7-1046 TO 1050, Flat No.510, Gharonda Angan Apartments, Ram Nagar, Hyderabad-500020., has approached the Shriram City Union Finance Ltd., Miyapur Branch, Hyderabad., by put his documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards Loan amount. If any person or person's having any objections, Right, claim, title, interest over the Schedule of Property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **MANDARAPU LAXMI NARAYANA S/o MANDARAPU RAJA GOPALA RAO,** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Piece and Parcel of Open Plot No.SS-834 (Part-A) & (Part-B), admeasuring area 180+180 = 360 Sq.Yds, S-PHASE, SAPPHIRE SECTOR, DREAM CITY-II (Sagar Block), in Sy.No.200, Situated at Polkampally Village, Ibrahimpatan Mandal, Under the Gram Panchayath of Polkampally, Ranga Reddy District, and bounded by: North: Plot No.SS-835, South: Plot No.SS-833, East: 50' Wide Road, West: Plot No.SD-16 & SD-17.

**Sd/- R. VENKATESHWAR RAO**
**Advocate**
# 5-3-29, Near Ramalayam Temple, Kukatpally, Hyderabad-72.
Cell: **9391093566, 8519985749.**

**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited Ibrahimpatnam Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri. Parvatham Srinu S/o Swamy,** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e. All that the house bearing No.3-115, Block No.3, admeasuring 211.0 Sq.yards or equivalent to 176.42 Sq.Mtrs, with Plinth area Ground Floor 570 Sq.feet, R.C.C. Roof, Residential area, Situated at Angadipeta Village, Chandur Mandal, Nalgonda District, under Chandur Municipality and Bounded as follows:- North: Open Place of Maragoni Bixamaiah & House Kompally Ramanjaneyulu, South: 10'-0' Wide Road, East: Land of Yellamma Temple, West: House of Bhutharaju Pullaiah, towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**Sd/- S. SRINIVAS RAO**
**A. SUPRIYA**
**Advocates**
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500 039.
Cell: **9948104019**

**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited Ibrahimpatnam Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri. Thanniru Shiva S/o T.Venkata Swamy,** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e. All that the Residential House bearing No. 1-111/2, admeasuring 99 Sq.yards having plinth area 436 Sft (Ground Floor) & Plinth area 460 Sft (First Floor), Total Plinth area 896 Sft, R.C.C. Roof, Situated at Pocharam Village, Ibrahmipatnam Revenue Mandal, Ranga Reddy District, under Pocharam Grampanchayath and Bounded as follows:- North: Neighbours House, South: 10 Ft Wide Road, East: Road, West: 15 Ft Wide Road, towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**Sd/- S. SRINIVAS RAO**
**A. SUPRIYA**
**Advocates**
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500 039.
Cell: **9948104019**

**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited Ibrahimpatnam Branch, Hyderabad Dist is dealing with financing business in the course of business **Sri. Oggu Srinu S/o Oggu Balaiah,** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e. All that the Residential House bearing No. 19-4, admeasuring 95.03 Sq.yards, PTI No.1204104319, having plinth area 621 Sq.fts, R.C.C. Roof, Situated at Amangal Village and Amangal Municipality, Amangal Mandal, Ranga Reddy District and Bounded as follows:- North: House of Chandra Reddy, South: House of V.Lalamma, East: House of V.Raju, West: Road, towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**Sd/- S. SRINIVAS RAO**
**A. SUPRIYA**
**Advocates**
H.No.2-19-79/A/10/A, Balaji Enclave Extn, East Kalyanpur, Uppal, Hyderabad-500 039.
Cell: **9948104019**

## నేడు గురుకుల పాఠశాల ప్రారంభోత్సవం

### -పాల్గొననున్న మంత్రులు, ఎమ్మెల్యే

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 25,(ప్రభాతవార్త):**
జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఇంద్రనగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురుకుల పాఠశాల ప్రారంబోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ మహబూబీ, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హాఫీజ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గురుకుల పాఠశాల ప్రారంబోత్సవానికి రాష్ట్ర విద్య శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌తో పాటు మరి కొంతమంది ముఖ్య నాయకులు అధికారులు పాల్గొననున్నట్లు వారు తెలిపారు. ఉదయం 10:30లకు పాఠశాల ప్రారంబోత్సవ కార్యక్రమం ప్రారంబమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## మునుగోడుకు బయలు దేరిన కాంగ్రెస్ నాయకులు


మునుగోడు బయలు దేరుతున్న కాంగ్రెస్ నాయకులు

**జిల్లెడు చౌదరిగూడ, అక్టోబర్ 25,(ప్రభాతవార్త):**
మునుగోడు నియోజకర్గంలో ఎన్నికల ప్రచారం చేసేందుకు జిల్లెడు చౌదరిగూడ మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం బయలుదేరి వెల్లారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బరిలో ఉన్న పాల్వాయి స్రవంతికి మద్దతుగ ప్రచారం చేసేందుకు పార్టీ కార్యకర్తలు వెల్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇదివరకు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలే పార్టీ అభ్యర్థిని గెలిపిస్తాయని అన్నారు. ఇదివరకు కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మేలును వివరిస్తామని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు వెంకటనర్సింహారెడ్డి, బీసి సెల్ మండల అధ్యక్షుడు వడ్డె వెంకట్‌రాములు, నాయకులు గిరిధర్‌గోపాల్, నర్సింహులు, శ్రీనివాస్, ఎల్లేశ్వర్, మల్లేష్, యాదగిరి, సలీం, అంజనేయులు, వేణు, రవి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో ఘనంగా దీపావళి పండుగ

**కొందుర్గు, అక్టోబర్ 25,(ప్రభాతవార్త):**
భక్తి శ్రద్ధలతో ఆనందోత్సవాల మధ్య దీపావలి సంబురాలు మండల ప్రజలు ఘనంగ జరుపుకున్నారు. దీపావలి పర్వదినాన్ని పురష్కరించుకుని పలు దేవాలయాలలో భక్తులు వెల్లి ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం లక్ష్మీపూజ కోసం వస్తువులు కొనుగోలు చేసుకున్నారు. గ్రామాలకు వచ్చిన ప్రజలు పెద్ద ఎత్తున రావడం వల్లన స్వీట్లు, టపాకాయలు, పూలు, పండ్లు దుకానాల వల్ల రద్దీ ఏర్పడింది. సాయంత్రం యువకులు వారి వారి ఇళ్ల ముందు బానసంచాలు, టపాకులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు.

## రక్షణ కోసం కరాటే ఎంతో అవసరం


కార్తీక్‌ను సన్మానిస్తున్న నాయకులు

**కొందుర్గు, అక్టోబర్ 25,(ప్రభాతవార్త):**
అత్యవసర పరిస్థిలలో తనను తాను రక్షించుకోవడానికి కరాటే ఎంతో ఉపయోగపడుతుందని న్యూ మాంగ్స్ కుంగ్ ఫూ జిల్లా అధ్యక్షుడు, వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్ అన్నారు. ఈ నెల 15న మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ పట్టణంలోని వెంకటేశ్వర గార్డెన్‌లో జరిగిన డ్రాగన్ బుడోకాన్ వారి ఆద్వర్యంలో 15వ నేషనల్ కరాటే టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో కొందుర్గుకు చెందిన జిల్లెల్ల కార్తిక్ గోల్డ్ మెడల్ సాదించాడు. ఈ సందర్భంగా మంగళవారం జీఎం పటేల్ గార్డెన్‌లో కార్తీక్‌ను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ, శివారెడ్డి, శేఖర్‌రెడ్డి, మహెందర్, మాస్టర్ రమేష్, సచిన్, ప్రభాకర్, శ్రీను, మహ్మద్, గణెష్,చెన్నయ్య,సాయి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు గుంతలను పూడ్చి వేయించిన మేడ్చల్ ట్రాఫిక్ పోలీసులు


రోడ్డుపై గుంతలను పూడ్చివేయిస్తున్న ట్రాఫిక్ పోలీసులు

**మేడ్చల్, అక్టోబర్ 25. ప్రభాతవార్త ః**
తమ పని కాకున్న ప్రజల సమస్యలు తీర్చాలని మేడ్చల్ ట్రాఫిక్ పోలీసులు రోడ్ల గుంతలను పూడ్చివేయిస్తూ పరిష్కార పనులు చేపడుతున్నారు. మేడ్చల్, మేడ్చల్ మండల పరిధిలో వివిద రోడ్లపై ఏర్పడ్ల గుంతలను గుర్తించి దాతల సహకారంతో రెడిమిక్స్ కాంక్రీట్ వేయించి వాటిని పూడ్చివేయిస్తున్నారు. మేడ్చల్ ట్రాఫిక్ సీఐ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ పనుల్లో భాగంగా సోమవారం రాత్రి మేడ్చల్ సమీపంలోని ఆయోధ్య చౌరస్తా వద్ద రైల్వే గేలు వద్ద గడిమైసమ్మ రోడ్డులో ఉన్న గుంతలల్లో కాంక్రీట్‌ను వేయించి, దానిపై నుండి వాహనాలు పోకుండా హద్దులను ఏర్పాటు చేశారు. ట్రాఫిక్ పోలీసులు చేపడుతున్న ఈ పనులకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మహిళ అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**
మండలంలోని కొర్రెముల గ్రామానికి చెందిన బొడ్డు వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందడంతో మృతురాలు అంత్యక్రియల నిమిత్తం గ్రామ సర్పంచ్ వెంకటేశ్ గౌడ్ మంగళవారం పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కవిత గౌడ్, ఉప సర్పంచ్ కందుల రాజు ముదిరాజ్, వార్డు సభ్యులు డి. ఆంజనేయులు, మాజీ ఉప సర్పంచ్ బొడ్డు నాగార్జున, స్థానిక నాయకులు పసుమాల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.


కొర్రెముల మహిళ మృతి చెందడంతో అంత్యక్రియల నిమిత్తం పదివేల రూపాలయ ఆర్థిక సహాయం అందజేస్తున్న సర్పంచ్ వెంకటేశ్ గౌడ్ దంపతులు.

# ప్రభుత్వ పథకాలలకు మధ్యవర్తులుండరు

**-నేను ఎప్పుడు చేవెళ్ల ప్రజలకు అందుబాటులో ఉంటా**
**-షాధిముభారక్ చెక్కుల పంపిణిలో ఎమ్మెల్యే కాలే యాదయ్య**


లబ్ధిదారులకు షాదీముబారాక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే యాదయ్య

**మొయినాబాద్ అక్టోబర్ 25 ప్రభాతవార్త :**
దేశంలో ఏ రాష్ట్రంలోలోని విధంగా ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరేలాగ ముఖ్యమంత్రి కేసిఆర్ చోరవతీసుకున్నారని ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. మంగళవారం మండల ఎంపీడివో కార్యాలయంలో ఎంపీపీ గునుగుర్తి నక్షత్రం జేవంత్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన షాధిముభారక్ చెక్కుల పంపిణి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలకు మధ్యవర్తులు ఉండరని, నేరుగా లబ్ధిదారులకే చేరేవిధంగా ముఖ్యమంత్రి కేసిఆర్ చోరవతీసుకున్నారని అన్నారు, ఏవరో మధ్యవర్తులు చెప్పిన మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు, మీకేమైనా అవసరం ఉంటే నేరుగా నన్ను కలవోచ్చని, అన్నారు, నేను చేవెళ్ల ప్రజలకు ఎప్పుడు అందుబాటులో ఉంటానాని అన్నారు, దేశంలో ఏ ప్రభుత్వ ప్రవేశపెట్టని విధంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పేద ప్రజల కోసం అద్బుతమైన పథకాలను తీసుకోచ్చారని అన్నారు, ముఖ్యంగా కళ్యాణ లక్ష్మి, షాధిముభారక్ పథకాలు, ఆడబిడ్డ ఉన్న ప్రతి ఇంటికి ఈ పథకము వర్తింపజేసారని అన్నారు, అనంతరం మొత్తం నాలుగు షాధిముభారక్ చెక్కులను పంపిణిచేసారు, హిమయత్‌నగర్, సురంగల్, మొయినాబాద్, గ్రామాల వారికి చెక్కులు పంపిణి చేసారు, తెలంగాణ ప్రభుత్వానికి సమయమోచ్చినప్పుడు అందరు అందుబాటులో ఉండి మద్దుతు తెలుపాలని కోరారు, ఈ కార్యక్రమంలో జెడ్పిటీసి కాలే శ్రీకాంత్, టీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోంపల్లి అనంతరెడ్డి, ఎమ్మార్వో అశోక్ కుమార్, ఎంపీడివో సంధ్య, డిప్యూటి తహశిల్దార్ వినేయ్ సాగర్, ఎంపీటీసి మోర్ర శ్రీనివాస్, టీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గునుగుర్తి జేవంత్, హిమయాత్‌నగర్ మంజుల రవి యాదవ్, ఎండి రహూఫ్, టీఆర్ఎస్ పార్టీ యుత్ నాయకులు పూసల పరమేష్, మోత్కపల్లి సునీల్, మోత్కపల్లి ఉప్ప సర్పంచ్ కిరణ్ కుమార్, ఎల్కగూడ రమేష్, వార్డు మెంబరు కర్రోళ్ల భాస్కర్, కమ్మరి యాదగిరి చారి, ఎండీ మహమ్మద్ సద్దామ్, తధితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా గాంధీ విద్యాలయంలో మౌలిక వసతులు కల్పిస్తాం

**-చేవెళ్ల సహకారం సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి వెల్లడి**


చేవెళ్లలోని కస్తూర్బా గాంధీ విద్యాలయానికి సీలింగ్ ఫ్యాన్‌లను అందజేస్తున్న చేవెళ్ల సహకారం సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి,చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ

**చేవెళ్ల, అక్టోంబరు 25, ప్రభాతవార్త**
కస్తూర్బా గాంధీ విద్యాలయంలో మౌలిక వసతులను కల్పించేందుకు శాయశక్తుల కృషి చేస్తామని చేవెళ్ల సహకారం సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి వెల్లడించారు. మంగళవారం చేవెళ్ళ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయానికి చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ స్వర్గీయ పి.గోపాల్‌రెడ్డికి గుర్తుగా పది సీలింగ్ ఫ్యాన్‌లను అయన కుమారుడు చేవెళ్ళ సహకార సంఘం డైరెక్టర్ మదుసూదన్‌రెడ్డి అదజేశారు. ఈసందర్భంగా చేవెళ్ల సహకారం సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ విద్యాలయంలో వసతులు కల్పినకు తన వంతు సహకారం చేస్తామన్నారు. పాఠశాలలోని విద్యార్దులకు అవసరమైన వసతులను దాతల సహకారంతో సమకుర్చుతామన్నారు. పాఠశాలలో ఫ్యాన్‌లు లేవని గతంలో తమ దృష్టికి పాఠశాల ప్రిన్సిపాల్ శ్వేతరెడ్డి తీసుకువచ్చారని, ఇందుకు ఫ్యాన్‌లను అందజేస్తున్నామన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితే తము ఎంత సహాయ సహకారాలు అందించేందుకు ముందుకు వస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి,చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షురాలు దేవర సమతవెంకట్‌రెడ్డి ఉపసర్పంచ్ గంగియాదయ్య, చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ పి. మదుసూదన్‌రెడ్డి, యూత్ కాంగ్రేస్ అద్యక్షుడు మద్దెల శ్రీనివాస్,మాజీ ఉప సర్పంచ్ టెకులపల్లి శ్రీనివాస్,బూరాన్ సురేష్, వార్డు మెంబర్‌లు ఇరమ్మెళ్ల మల్లేష్‌మాజీ వార్డు మెంబర్ చాకలి శ్రీనివాస్, జూకన్నగారి శ్రీనివాస్‌రెడ్డి, అత్తెల్లి రాఘవేందర్‌రెడ్డి, జగన్‌గౌడ్,రవీందర్‌డౌడ్,సుశాంత్, అబి,గవ్వల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


# వై జంక్షన్‌ను పరిశీలించిన శంషాబాద్ ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్ నాయుడు

**- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్‌తో పాదయాత్ర వివరాల సేకరణ**


కాంగ్రెస్ నాయకులతో కలిసి వై జంక్షన్‌ను పరిశీలించిన ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్‌నాయుడు

**షాద్‌నగర్, అక్టోబర్ 25, (ప్రభాతవార్త) :**
కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్ర ఈనెల 30, 31వ తేదిల్లో షాద్‌నగర్ నియోజకవర్గంలోకి ప్రవేశించనుండటంతో మంగళవారం శంషాబాద్ ట్రాఫిక్ ఎసీపీ శ్రీనివాస్ నాయుడు బైపాస్ వద్ద జాతీయ రహదారి వై జంక్షన్‌ను పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రాహుల్ గాంధీ పాదయాత్ర వివరాలను తెలుసుకున్నారు. రాహుల్ గాంధీ వెంట దాదాపు 50 కంటైనర్లు, 500 మంది ప్రత్యేక బలగాలు ఉంటాయని పేర్కొన్నారు. వాహనాలను పార్కింగ్ చేసే స్థలాలు సమీక్షించారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా ఏర్పాట్లు ఉండాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... పాదయాత్రకు దాదాపు 25వేల మందితో కార్నర్ రిసివింగ్ జరుగుతుందని ఇక్కడ వేదికపై రాహుల్ గాంధీ ప్రసగించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, రఘు, అందె మోహాన్, జగదీశ్వర్, వీరేషం, బాల్‌రాజ్‌గౌడ్, ఖదీర్, నవాజ్‌గోరి, సింగారం సుదర్శన్, సత్తయ్య, నెహ్రు నాయక్ తదితరులు ఉన్నారు.

## కొలువుల కల్పవల్లికి మొక్కు తీర్చుకున్న భక్తురాలు తులసి


తులసిని సన్మానిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**యాచారం, అక్టోబర్ 25 ప్రభాతవార్త**
మండలంలోని నంది వనపర్తి గ్రామానిక చెందిన ఇదుకుల్ల జ్యోతి హరినాథ్ కుమార్తె తులసి కొలువుల కల్పవల్లిగా విరాజిల్లుతున్న జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ఉద్యోగం కోసం అనుగ్రహించమని అమ్మవారిని మొక్కుకున్నారు. ఉద్యోగం వచ్చిన తరువాత మంగళవారం తులసి తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించుకుని తన తొలి వేతనం రూ. 25500 ఆలయానికి అందించారు. తులసి జీవితంలో ఇంకా ఉన్నత స్థానానికి ఎదిగి కీర్తివంతురాలు కావాలని ఆలయ సభ్యులు ఆమెను సన్మానించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌బిఐ బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### -బ్యాంకు మేనేజర్ సునీత


నామినీకి భీమా చెక్కు అందజేస్తున్న బ్యాంకు మేనేజర్ సునీత

**యాచారం, అక్టోబర్ 25 ప్రభాతవార్త**
ప్రధాన మంత్రి జీవన జ్యోతి, సురక్షా భీమా యోజన పథకాలను ఖాతాదారులంతా సద్వినియోగం చేసుకోవాలని బ్యాంకు మేనేజర్ సునీత అన్నారు. మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలోని ఎస్‌బిఐ బ్రాంచిలో అయ్యవారిగూడెం గ్రామానికి చెందిన కందికంటి చంద్రమ్మ అనారోగ్యంతో జూలై 17, 2022న మృతి చెందారు. ఆమె రూ. 2 లక్షల భీమా సౌకర్యం ఉండడంతో నామినీగా ఉన్న కందికంటి నాగమణికి రూ. 2 లక్షల బీమా చెక్కును బ్రాంచి మేనేజర్ అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ సునీత మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులంతా ప్రధాన మంత్రి జీవన జ్యోతి, సురక్షా భీమా యోజన పథకాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నాగమణి తండ్రి గతంలో మృతి చెందాడు. తల్లి కూడా మృతి చెందడంతో అనాథలైన కూతుర్లకు ఈ పథకంతో మేలు జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్యాషియర్ సతీష్, సహాయకులు లక్ష్మి, భాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తప్పుడు సమాచారం అందించిన వ్యక్తులపై కేసు నమోదు

**చౌడాపూర్ అక్టోబర్25,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని చౌడాపూర్,మందిపాల్ గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు మద్యం సేవించి తమ మోటార్ సైకిల్‌ను దొంగలు దొంగిలిచారంటూ డయల్ 100కు ఫోన్ చేయగా విధి నిర్వహణలో ఉన్న కానిస్టేబుల్స్ రమేష్,చంద్రశేఖర్‌లు విచారణ చేపట్టగా ఆ వ్యక్తులు పోలీసులు వస్తారో లేదా అని పరీక్ష చేశామని,వాహనం దొంగలించబలేదని పోలీసులకు తెలిపారు.పోలీసులు అది తప్పుడు సమాచారంగా నిర్ధారించి వారిపై తప్పుడు సమాచారం అందించినందుకు పోలీసుల విధులకు ఆటంకం కలిగించినందుకు కేసు నమోదు చేశామని ఎస్సై గిరి తెలిపారు.

# భారత్ జోడో పాదయాత్రకు కార్యకర్తలు తరలిరావాలి

### -మండల అధ్యక్షులు నర్సిములుగౌడ్


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

**బొంరాస్‌పేట్, అక్టోబర్25,ప్రభాతవార్త ః**
ఏఐసీసీ మాజీ అధ్యక్షులు కాంగ్రెస్‌పార్టీ జాతీయ నాయకులు ఎంపి రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్రను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు నర్సిములు గౌడ్ పిలుపునిచ్చారు.అయన మాట్లాడుతూ టీపిసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సూచన మేరకు ఈ నెల 26వ తేదిన మక్తల్ మండలం బొందలకుంటకు గ్రామం దగ్గరకు మధ్యాహ్నం 3గంటలకు వరకు చేరుకొని మన ప్రియతమ నాయకులు రాహుల్ గాంధీతో కలిసి పాదయాత్రలో పాల్గొని వారితో ముందు నడవాలని అయన అన్నారు.పాదయాత్ర అనంతరం గుడిగండ్ల మీటింగ్ సాయంత్రం 6గంటలకు నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జయ కృష్ణ, వెంకట్‌రాములు గౌడ్,రాంరెడ్డి, దేశ్యానాయక్, రాజేష్‌రెడ్డి, కిష్టప్ప, రాములు,మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి తలసానిని కలిసిన లింగంయాదవ్

### -యాదవ మహాసభను జయప్రదం చేయాలి


మంత్రి శ్రీనివాస్‌యాదవ్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న లింగంయాదవ్

**ఘట్‌కేసర్, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**
రాష్ట్ర పశుసంవర్ధక, సినిమాటోగ్రఫీశాఖల మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌ను ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ గ్రామ గొర్రెలకాపరుల సంఘం, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షులు చింతపంటి లింగంయాదవ్ కలిశారు. దీపావళీ పండుగ సందర్భంగా మంత్రిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేశారు. బుధవారం తుర్కయంజాల్‌లోని బిఎంఆర్ సార్ధ కన్వెన్షన్‌లో జరిగే యాదవ మహాసభపై చర్చించినట్లు తెలిపారు. మహాసభకు యాదవులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసేలా కృషి చేయాలని లింగంయాదవ్‌కు మంత్రి సూచించారు.

## మంత్రి మల్లారెడ్డిని కలిసిన కుమ్మరి సంఘం నేతలు


మంత్రి మల్లారెడ్డిని కలిసిన మేడ్చల్ కుమ్మరి సంఘం నేతలు

**మేడ్చల్, అక్టోబర్ 25. ప్రభాతవార్త ః**
మేడ్చల్ మున్సిపాలిటి పరిధి 17వ వార్డుకు చెందిన కుమ్మరి సంఘం సభ్యులు కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డిని కలిసి కుమ్మరి సంఘం కమ్యూనిటి భవనం నిర్మించాలని కోరారు. అందుకు మంత్రి స్పందించి 15 రోజుల్లో భవణ నిర్మాణ పనులు ప్రారంభిస్తామని తమకు హామి ఇచ్చారని ఆ సంఘం నేతలు తెలిపారు. అదే విదంగా టీఆర్ఎస్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంచార్జ్ రాజశేకర్‌రెడ్డిని కూడ సంఘం నేతలు కలిశారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మేడ్చల్ మున్సిపల్ అధ్యక్షుడు శేఖర్‌గౌడ్, కౌన్సిలర్లు దేవరాజ్, హరికృష్ణ, కో ఆప్షన్ సభ్యుడు నవీన్‌రెడ్డి, నాయకులు సందీప్‌గౌడ్, సాటె నరేందర్, మధూకర్ యాదవ్, కుమ్మరి పాపయ్య, సత్తయ్య, లింగం, కుమార్ పాల్గొన్నారు.

## చైర్‌పర్సన్ సునీత మహేందర్‌రెడ్డికి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి


చైర్‌పర్సన్ సునీత మహేందర్‌రెడ్డి నివాసంలో కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కోట్‌పల్లి ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి,

**కోట్‌పల్లి, అక్టోబర్ 25 ప్రభాతవార్త;**
వికారాబాద్ జిల్లా చైర్ పర్సన్ సునీత మహేందర్‌రెడ్డిని సోమవారం నాడు వారి నివాసంలో దీపావళి సందర్భంగా కోట్‌పల్లి ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి కలిసి వారికి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ... దీపావళి అంటే చుట్టూ ఉన్న చీకట్లను పారద్రోలి ప్రతి ఒక్కరికి వెలుగు నింపడానికి సంకేతంగా ఈ పండుగ జరుపుకుంటారన్నారు. చెడు మీద మంచి సాధించిన విజయం అని కుడా చెప్పవచ్చాన్నారు. దీపావళి ముగ్గ దీపాలతో ముంగిలిని అలంకరిస్తున్న మహిళ దీపం అంటే జ్ఞానానికి సంకేతం అని అన్నారు.ప్రాణానికి సంకేతం జ్ఞానవంతుడైన ప్రపంచానికి జ్ఞానాన్ని వెదజల్లిన బుద్ధుడి రాకకు సంకేతమే దీపదానోత్సవం బుద్ధుడు తన జ్ఞానాన్ని ప్రపంచానికి దానం చేశాడని చెప్పడానికి ప్రతికే ఈ దీపాలు వెలిగించడం ఇది చరిత్రకు సంబంధించిన విషయం గనుక ఆధారాలు ఉంటాయన్నారు. ప్రజలు చిన్నారులు, టాపాకాయలకు దూరంగా ఉంటే మంచిదని ప్రజలు అందరు సుఖసంతోషాలతో జరుపుకోవాలని వారు పేర్కొన్నారు. అయన వెంట కోత్తపల్లి సర్పంచు గోడ్డలి మలయ్య, రాంపూర్ రాజిరెడ్డి కోత్తపల్లి ఏసు, పాల్గొన్నారు,

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి : ఎస్ఐ అబ్దుల్ రవూఫ్


వ్యాసరచన పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

**పెద్దేముల్, అక్టోబరు 25, ప్రభాతవార్త:**
విద్యార్థులు కష్టంతో పాటు ఇష్టపడి చదివితే ఉన్నత లక్ష్యాలను సాధించవచ్చని పెద్దేముల్ ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ అన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవ వర్రోత్సావాలను పురస్కరించుకొని సోమవారం పెద్దేముల్ మండలంలోని మారెపల్లి కేజిబివి, మంబాపూర్ మహత్మ జ్యోతిబాపూలే పాఠశాలలో రొడ్డు ప్రమాదాల నివారణలో ప్రజల పాత్ర అనే అంశంపై విద్యార్థులకు వ్యాసరచన పోటిలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఐ అబ్దుల్ రవూఫ్ మాట్లాడుతూ విద్యార్థులు ముందుగా ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యా సాధన కోసం కృషిచేయాలని అన్నారు.కష్టపడి చదివితే మునుముందు జీవితం బంగారుమయంగా ఉంటుందని, అందుకు ఉన్నత శిఖరాలను అధిరోహించడం కోసం అలుపెరుగని కృషి చేయాలని అన్నారు. ప్రతిఒక్కరు శ్రద్దగా చదువుకొని తల్లిదండ్రులకు, గురువులకు, పాఠశాలకు మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్స్ గాయత్రి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కొండగల్ మండలంలో దీపావళి పండుగ వేడుకలు


కొడంగల్‌లో దీపావళి ప్రత్యేక పూజలకు అలంకరించిన దుకాణం

**కొడంగల్, అక్టోబర్ 25ప్రభాతవార్త**
దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని కొడంగల్‌తో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలు,వ్యాపారుస్థులు దీపావళి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.మంగళవారం సూర్య గ్రహణం కారణంగా సోమవారం రాత్రి వేళల్లో వ్యాపారస్థులు తమతమ వ్యాపార దుకాణాలను రంగు రంగులతో అలంకరించి విద్యుత్ దీపాల మధ్య లక్ష్మీదేవి పూజలు నిర్వహించారు.అనంతరం దుకాణాల ముందు బాణసంచా కాలుస్తూ అనందోత్సవాల మధ్య వేడుకలను జరుపుకున్నారు.దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని స్థానిక వేంకటేశ్వర దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో తరలి వెళ్ళి స్వామివారిని దర్శించుకున్నారు.

## మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు

**చౌడాపూర్ అక్టోబర్25,ప్రభాతవార్త :**
మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు ఉంటాయని ఎస్సై గిరి తెలిపారు.మండల కేంద్రంలో మంగళవారం ఎస్సై గిరి ఆధ్వర్యంలో డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు.మద్యం సేవించి వాహనం నడుపుతున్న నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.ద్విచక్ర వాహనదారులు హెల్మెట్‌ను తప్పకుండా ధరించాలని పలువురికి ఎస్సై గిరి అవగాహన కల్పించారు.

